
సాక్షి బాపట్ల

బుధవారం । 6 । మార్చి । 2024



వీరమ్మతల్లికి జేజేలు

ఉయ్యూరు: ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్ల సోమవారం రాత్రి ముగిసింది. అమ్మవారు మెట్టినింట ప్రవేశించి ప్రత్యేక పూజలందుకున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 515.20 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది.

ప్రసన్నాంజనేయస్వామికి నాగవల్లీ దళార్చన



యడ్లపాడు: సొలస గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామికి మంగళవారం పంచామృత అభిషేకం, నాగవల్లీ పత్రాలతో పూజలు చేశారు.

న్యూస్‌రీల్

నృసింహుని మాలధారులకు వస్త్రాలు అందజేత

మంగళగిరి: నగరంలోని పానకాల లక్ష్మీ నృసింహస్వామి ఆలయం ఆవరణలో శ్రీలక్ష్మీ నృసింహస్వామి మాలధారులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మంగళవారం వస్త్రాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా శ్రీలక్ష్మీ నృసింహస్వామి మాలధారులకు వస్త్రదానం, అన్నదానం చేస్తున్న తోట శ్రీనివాస్ యాదవ్ మిత్ర బృందం అభినందనీయులన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 150 మంది మాలధారులకు వస్త్రదానం చేయడం విశేషమన్నారు. దేవస్థాన ఏసీ ఎ.రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న తలపాగా ఉరేగింపు




వేటపాలెం: పందిళ్లపల్లిలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా తయారు చేసిన శ్రీశైల మల్లన్న తలపాగాకు మంగళవారం వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. శ్రీగంగా పార్వతీ సమేత పునుగు రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో దేవాంగ శివస్వాములు నియమనిష్టలతో ఆచార సంప్రదాయాలతో శ్రీశైల మల్లన్న తలపాగాను 40 రోజులు శివమాల దీక్షలో ఉంచి చేతి మగ్గం మీద తయారు చేశారు. దేవాంగపురి పంచాయతీ హస్తినాపురం గ్రామస్తులు పృథ్వీ వెంకటేశ్వర్లు కుమారులు వెంకట సుబ్బారావు ఆశీస్సులతో తలపాగా తయారు చేశారని శివమాల దీక్ష స్వాములు తెలిపారు. ఈగ్రామోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కోలాట ప్రదర్శనలు, బాణాసంచాలతో గ్రామ వీధుల్లో తలపాగా ఉరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ గావించారు. దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు బండ్ల తిరుమలాదేవి, గుత్తి విశ్వేశ్వరరావు, సత్రం మల్లేశ్వరావు, బీరక సురేంద్ర పాల్గొన్నారు.

భరతనాట్యం చేస్తూ గిరి ప్రదక్షిణ



నరసరావుపేట రూరల్: భరతనాట్యం చేస్తూ కళాకారుడు కోటప్పకొండ గిరిప్రదక్షిణను పూర్తిచేశాడు. లోక కల్యాణార్థం, త్రికోటేశ్వరుడు కటాక్షించాలని, సంస్కృత భాషను అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తూ కోటప్పకొండ శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం అధ్యాపకుడు పి.కృష్ణవాసు శ్రీకాంత్ గిరి ప్రదక్షిణను నిర్వహించాడు. అన్నమాచార్య కీర్తనలకు భరతనాట్యంతో 14 కిలోమీటర్ల గిరిప్రదక్షిణను గంటన్నరలో పూర్తిచేశాడు. త్రికోటేశ్వరుని శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని స్వామివారికి నృత్యనీరాజనం సమర్పించినట్టు కృష్ణవాసు శ్రీకాంత్ తెలిపారు.

యార్డుకు 1,28,440 బస్తాల మిర్చి



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 1,28,440 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 1,20,429 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ. 20,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి 21,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 1,03,461 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

శుభమస్తు.. 'కల్యాణమస్తు'

- ప్రభుత్వ కానుకతో పేదింట్లో పెళ్లి వేడుకలు
- జిల్లావ్యాప్తంగా 1437 లబ్ధిదారులకు ఆర్థిక సాయం
- ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీ కుటుంబాలకు, దివ్యాంగులకు చేయూత
- 2023 నుంచి ఫిబ్రవరి 2024 వరకు లబ్ధిదారుల ఎంపిక



వేటపాలెం: జీవితంలో పెళ్లి అనేది మరచిపోని అనుభూతి. అలాంటి పెళ్లి చేసుకోవాలంటే ప్రస్తుత కాలంలో ఖర్చుతో కూడుకున్నది. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో అయితే అప్పులు చేసి మరీ తమ ఆడపిల్లల వివాహాలు చేస్తుంటారు. ఇటువంటి తరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారిపై ఎలాంటి భారం పడకుండా ఆర్థిక సాయం అందించి అప్పుల ఊబి నుంచి బయటపడే ప్రయత్నం చేసింది. ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనేది మన పెద్దలు చెప్పే మాటలు. ఈరెండు పనులు చేయాలంటే తల్లిదండ్రులకు పెద్ద భారమే. ఎంత తక్కువ ఖర్చుతో వేడుక నిర్వహించాలన్నా పెళ్లికి బంగారు తాళి బొట్టు, నూతన వధూవరులకు దుస్తులు, భోజనాలు వంటి అనేక ఖర్చులు చేయక తప్పదు. పేద కుటుంబాల తల్లిదండ్రులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పు తెచ్చి దాన్ని తీర్చలేక జీవితాంతం సతమతమవుతున్నారు. ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇవన్నీ చూశారు. వీటిని దృష్టిలో పెట్టుకుని వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలను అమలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు, కులాంతర వివాహం పథకం ద్వారా పేద నవ వధూవరుకులకు అందించే సాయాన్ని టీడీపీ కంటే రెండింతలు అధికం చేశారు. గత టీడీపీలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అరకొరగా పెళ్లి కానుక అందించారు. అదీ కూడా సవా లక్ష నిబంధనలతో ఎవరికి సరిగ్గా అందించ లేదు. ఈనేపథ్యంలో ప్రభుత్వం వైఎస్సార్ కల్యాణమస్తు పేరుతో పేదల పెళ్లికి ఆర్థిక సహకారం అందిస్తుంది. తద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పథకాన్ని రూపకల్పన చేశారు. ఏటా నాలుగు సార్లు పేద వధూవరులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే మూడు దఫాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల పేద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించారు.

పథకానికి మార్గదర్శకాలు ఇవే..

వివాహం జరిగి నెల రోజుల్లోపు గ్రామ, వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. వధూవరులు ఇద్దరూ పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఏపీ రాష్ట్ర నివాసితులై ఉండాలి. వివాహం ఏపీ లోనే చేసుకోవాలి. వివాహ తేదీ నాటికి వధువుకి 18, వరుడుకి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. వరుడు ఇతర రాష్ట్రాలకు చెందిన వాడైనా, వధువు మాత్రం ఏపీకి చెందినట్లయితే పథకం వర్తిస్తోంది. భర్త చనిపోయిన స్త్రీకి రెండో వివాహం అయినా కూడా అర్హురాలే. కుటుంబ ఆదాయం పల్లెల్లో అయితే రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు మించకూడదు. కుటుంబం భూమి మాగాణి 3 ఎకరాలు, మెట్ట అయితే పది ఎకరాలు, రెండు కలిపి పది ఎకరాలు మించకూడదు. కుటుంబంలో ఏ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి, ప్రభుత్వ పింఛనుదారులు అయి ఉండకూడదు. గతేడాది ఫిబ్రవరి 2023 నుంచి ఈఏడాది ఫిబ్రవరి 2024 వరకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. అద్దంకిలో 274, బాపట్ల 183, చీరాల 180, పర్చూరు 301, రేపల్లె 255, వేమూరు 244 నియోజకవర్గాల్లో మొత్తం 1437 మందికి పెళ్లి కానుక లభించింది. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పెళ్లి కానుక సాయం ఇలా...

కేటగిరి	గత ప్రభుత్వం	వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో..
ఎస్సీ	రూ. 40 వేలు	రూ. లక్ష
ఎస్సీ (కులాంతర వివాహం)	రూ. 75 వేలు	రూ.1.20 లక్షలు
ఎస్టీ	రూ. 40 వేలు	రూ. లక్ష
ఎస్టీ (కులాంతర వివాహం)	రూ. 75 వేలు	రూ.1.20 లక్షలు
బీసీ	రూ.35 వేలు	రూ.50 వేలు
బీసీ (కులాంతర వివాహం)	రూ. 50 వేలు	రూ. 75 వేలు
మైనార్టీలు	రూ. 50 వేలు	రూ. లక్ష
భవన నిర్మాణ కార్మికులు	రూ. 20 వేలు	రూ. 40 వేలు
దివ్యాంగులు	రూ. లక్ష	రూ. 1.50 లక్షలు

బాపట్ల జిల్లాలో లబ్ధిదారులు..

నియోజకవర్గం	లబ్ధిదారులు
అద్దంకి	274
బాపట్ల	183
చీరాల	180
పర్చూరు	301
రేపల్లె	255
వేమూరు	244

ఆర్థిక భారం తగ్గింది..



కల్యాణమస్తు పథకంతో ఆడపిల్లల తల్లిదండ్రులకు పెళ్లి భారం తగ్గుతోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత అన్నలా పేద కుటుంబాలను ఆదుకుంటున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందుతోంది. నేను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పేదింటి అమ్మాయిని. నా పెళ్లికి ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేయడంతో ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి. ఎంతో సంతోషంగా ఉంది. సీఎం జగనన్నకు కృతజ్ఞతలు.

– సత్యాల అమూల్య, దేశాయిపేట

'సిద్ధం' విజయవంతం చేద్దాం

- వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ
- నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం



నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త బాలాజీ

పర్చూరు (చినగంజాం): దేశ చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా ఈ నెల 10వ తేదీ మేదరమెట్ల సమీపంలో నిర్వహించే సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం పర్చూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సిద్ధం సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నంచి 20 వేల మంది తరలి వెళ్లనున్నామన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో సంక్షేమ పథకాలన్నీ ఇంటి వద్దకే రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న 33 సంక్షేమ పథకాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఎంతో లబ్ధి పొందుతున్నారని వివరించారు. ఇలాంటి సంక్షేమ పథకాలు మళ్లీ రావాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని జనం ఆకాంక్షిస్తున్నారన్నారు. గడచిన భీమవరం, దెందులూరు, రాప్తాడు సిద్ధం సభలు సూపర్ సక్సెస్ అయ్యాయని, మేదరమెట్ల వద్ద జరిగే సభ వాటికి మించి ఉంటుందని తెలిపారు. సిద్ధం సభకు అభిమానులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కారంచేడు జెడ్పీటీసీ యార్లగడ్డ రజని, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, పర్చూరు ఎంపీపీ మేకా ఆనందకుమారి, వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, నాయకులు కోట హరిబాబు, పఠాన్ కాలేషావలి, బండారు ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా
- ఇంటర్ పరీక్ష కేంద్రంలో తనిఖీలు



పరీక్షల సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్

బాపట్ల: ఇంటర్మీడియెట్ పరీక్షలలో అవాంతరాలు, చూచి రాతలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా మంగళవారం పరిశీలించారు. కేంద్రంలో పరీక్ష నిర్వహణపై ఆయన ఆరా తీశారు. కేంద్రంలో 368 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, ఐదుగురు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. చూచిరాతలకు ఎలాంటి అవకాశమియ్యరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. సాధారణ ఇంటర్మీడియెట్, ఒకేషనల్ పరీక్షలు మొత్తం కలుపుకొని 8,740 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 277 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా వెంట ఇంటర్ బోర్డ్ ఆర్ఐఓ యరయ్య, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

ఓటర్లు సులభంగా ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలను ఉంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పట్టణంలోని బాపట్ల ఆర్ట్స్‌అండ్ కాలేజీ ప్రాంగణంలోని ఐదు పోలింగ్ కేంద్రాలు, మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం తథ్యం



మహిళలకు అభివాదం చేస్తున్న సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి

- పార్టీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమిరెడ్డి
- కొరిశపాడులో 'పల్లెపల్లెకు హనిమిరెడ్డి'

మేదరమెట్ల: ఈసారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం కొరిశపాడు గ్రామంలో 'పల్లెపల్లెకు హనిమిరెడ్డి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామానికి విచ్చేసిన హనిమిరెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం, వైఎస్సార్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు, అక్రమాలు, దోపిడీలు, దళారీ వ్యవస్థను చూసిన ప్రజానీకం ఎప్పుడు ఎన్నికలు వస్తాయా తిరిగి సీఎం జగనన్నకు ఓటు వేసి రుణం తీర్చుకుందామా అని ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్ని పార్టీలు కలసి వచ్చినా తమ పార్టీ ఒక్కటే 175 స్థానాల్లో పోటీ చేస్తుందని, అంతే కాకుండా 175 స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అద్దంకి నియోజవర్గంలో ఈసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసేలా ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. మార్చి 10న జరగబోయే సిద్ధం సభకు అశేష జనవాహిని తరలి రానుందన్నారు. అద్దంకి నియోజకవర్గం నుంచి లక్షల మంది తరలి రావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా పరిపాలన

- గ్రామ స్వరాజ్యం సచివాలయాల వ్యవస్థతో సాధ్యం
- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి
- పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వెంకటేష్‌తో కలిసి రూ.10.13 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం
- ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే బలరాం, వెంకటేష్

వేటపాలెం: గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో ప్రజలకు చేరువగా అన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయని, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం నేడు రాష్ట్రంలో నెరవేరిందని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలో రూ.10.13 కోట్ల నిధులతో గ్రామంలో చేసిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కరణం బలరాం, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధిలో రాజీ పడటం లేదన్నారు. గ్రామంలో మూడు గ్రామ సచివాలయ భవనాలతో పాటు, సిమెంట్ రోడ్లు వేశామన్నారు. గడిచిన ఐదేళ్లలో రూ.10 కోట్లు పైచిలుకు నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు కూడా ఇచ్చామని చెప్పారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం..

నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలు ఏర్పాటు చేసి పాలనను ప్రజల చెంతకు తెచ్చారన్నారు. సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది ప్రజలకు సేవలు సత్వరమే అందించాలని సూచించారు. గతంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. దేశాయిపేట గ్రామంలోని రామనగర్‌లో రూ. 20.10 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్డు, జీవరక్షానగర్, సాయినగర్, ఐటీఐ కాలనీలో రూ.31.40 లక్షలతో సీసీ రోడ్లు, శాంతినగర్‌లో రూ.30.45 లక్షలతో సీసీ రోడ్డు వేశామన్నారు. రూ.1.20 కోట్లతో మూడు గ్రామ సచివాలయ భవనాలు నిర్మించామని చెప్పారు. రూ. 65.40 లక్షలతో మూడు రైతు భరోసా కేంద్రాల భవనాలు నిర్మించామన్నారు. రూ.65 లక్షల నిధులతో మూడు విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మించారన్నారు. రూ.4.12 కోట్లతో ప్రభుత్వ స్కూల్‌ను నాడు-నేడు పనులతో సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి తిరిగి జగనన్న ప్రభుత్వాన్ని తీసుకొచ్చి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించుకునేలా చూడాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివారావు, పీఆర్ డీఈ శేషయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చల్లా జనార్దన్, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, యువత అధ్యక్షుడు ఆవుల అశోక్, ఎంపీడీఓ రూతమ్మ, ఏపీఎం శ్రీనివాసులు, కార్యదర్శి శ్రీనివాసరావు, దతం వెంకట సుబ్బారావు, దతం హనుమంతరావు పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో బ్యాంకుకు టోకరా

రూ. 1.77 కోట్లు రుణం పొందిన వైనం

- బాపట్ల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో ఘటన
- ఆడిట్‌తో వెలుగుచూసిన వ్యవహారం
- 41 మంది పేరిట బ్యాంక్ ఖాతాలు
- నిందితుడికి గోల్డ్ అప్రైజర్ సంపూర్ణ సహకారం
- మరికొందరు ఉద్యోగులకూ భాగస్వామ్యం!

బాపట్లటౌన్: అక్రమంగా డబ్బు సంపాదించాలనుకున్నారు...నకిలీ బంగారం పెట్టి బ్యాంక్‌ను చీటింగ్ చేయాలని వ్యూహరచన చేశారు. ఇందుకు ఆ బ్యాంక్‌లో ఉద్యోగం చేసే గోల్డ్ అప్రైజర్ తోడయ్యాడు. అనుకుందే తడవుగా అమాయకులైన 41 మందితో బ్యాంక్ ఖాతాలు తెరిచారు. తక్షణమే సుమారు 2.5 కిలోల నకిలీ బంగారాన్ని బ్యాంక్‌లో తనఖా పెట్టారు. గోల్డ్ అప్రైజర్ సహకారంతో బ్యాంక్ మేనేజర్‌ను సైతం మేనేజ్ చేశారు. అనుకున్నది అనుకున్నట్లే రూ. 1.77 కోట్ల డబ్బులు రుణం రూపంలో కొట్టేశారు. బాపట్లలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో తాజాగా వెలుగుచూసిన సరికొత్త దోపిడీ వ్యవహారం ఇది. రూ. లక్ష రుణం ఇవ్వాలన్నా సవాలక్ష పరీక్షలు నిర్వహించే బ్యాంకర్లు నకిలీ బంగారానికి రూ. కోట్ల రుణం ఇవ్వడాన్ని చూస్తే ఇందులో బ్యాంక్ అధికారుల పాత్ర లేకపోలేదన్నా అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలల్లోకి వెళితే... అక్రమంగా డబ్బులు కొల్లగొట్టాలన్నా ఉద్దేశంలో బాపట్ల పట్టణానికి చెందిన అన్వర్ బాషా, అతని కుటుంబ సభ్యులు, అప్పట్లో బ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్‌గా విధులు నిర్వహిస్తున్న వెల్లటూరి రాఘవేంద్రరావు సహకారంతో బాపట్ల పట్టణ, మండల పరిధిలోని 18 మంది వ్యక్తులతో గత ఆరు నెలల క్రితం బాపట్లలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో పథకం ప్రకారం ఖాతాలు తెరిపించారు. అంతకు ముందే అన్వర్‌బాషా, గోల్డ్ అప్రైజర్ వెల్లటూరి రాఘవేంద్రరావుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. నకిలీ బంగారాన్ని బ్యాంక్‌లో పెట్టి రూ. 1.77 కోట్లను రుణం రూపంలో కొట్టేశారు. వాస్తవానికి గోల్డ్ అప్రైజర్ ఖాతాదారులు తెచ్చిన బంగారాన్ని తనిఖీచేసి బంగారం నకిలీదా, ఒరిజనల్‌దా అనేది నిర్ధారిస్తారు. అనంతరం క్యాష్ ఆఫీసర్, మేనేజర్‌లు బంగారాన్ని మరోమారు పరిశీలించి లోన్ ప్రాసెసెను ప్రారంభించి రుణం మంజూరు చేస్తారు. అయితే ఈ వ్యవహారంలో గోల్డ్ అప్రైజర్ రాఘవేంద్రరావు బ్యాంక్‌లోని మిగిలిన అధికారులను కూడా మేనేజ్‌చేసి అన్వర్‌బాషా ప్రోద్బలంతో ఖాతాలు ఓపెన్‌చేసిన వ్యక్తుల పేరిట రుణాలు మంజూరు చేశారు. ఈ వ్యవహారంలో పెద్దమొత్తంలోనే డబ్బులు చేతులు మారినట్లు సమాచారం.

వెలుగులోకి వచ్చిందిలా...

ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఆడిట్‌లో భాగంగా వేరే బ్రాంచ్‌కు చెందిన అధికారి గత నెలలో బాపట్లలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.1.77 కోట్ల రుణాలకు సంబంధించిన బంగారం నకిలీదిగా తేలింది. దీనిపై బ్యాంక్ అధికారులు అంతర్గత విచారణ జరపగా బాపట్లకు చెందిన అన్వర్‌బాషా తన అనుచరులతో ప్రత్యేకంగా ఓపెన్ చేయించిన ఖాతాల వ్యవహారం, బ్యాంక్ అధికారులు చూపించిన ఉదాసీనత స్పష్టంగా కనిపించాయి. దీంతో రంగంలోకి దిగిన బ్యాంక్ ఉన్నతాధికారులు నకిలీ బంగారం పెట్టి రుణాలు పొందిన ఖాతాదారులను విచారించారు. దీంతో బాపట్లకు చెందిన అన్వర్‌బాషా, వారి కుటుంబ సభ్యులు షేక్ షమీర్, నాజుర్, షేక్ సోనులు తమ వద్ద బంగారం ఉందని నమ్మబలికి తమ పేర్ల మీద ఖాతాలు తెరిపించారని విచరణాధికారులకు చెప్పినట్లు సమాచారం. ఇదే విషయంపై ఖాతాదారులు ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు.

సొంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి

- బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి
- కర్లపాలెం మండలంలో 1,367 మందికి రిజిస్ట్రేషన్‌ల పట్టాల పంపిణీ



మహిళకు రిజిస్ట్రేషన్ పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: పేదల సొంత స్థలాలు, గృహాల కలలు నెరవేర్చిన మహోన్నతమైన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పారు. కర్లపాలెం పెద్దింటమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసే వ్యక్తి నారా చంద్రబాబునాయుడని ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేసిన వ్యక్తి సీఎం జగన్ అని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మన రాష్ట్రంలో నివాసానికి ఉపయోగంగా ఉండే స్థలాలు కొనుగోలు చేసి ప్లాట్లు వేసి, రోడ్లు నిర్మించి, విద్యుత్ సౌకర్యం కల్పించి, గృహాలు కూడా కట్టిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. కర్లపాలెం మండలంలో సుమారుగా 1,367మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి వారందరికీ ఆ స్థలాల మీద పూర్తి హక్కులు ఉండేందుకు రిజిస్ట్రేషన్లు కూడా చేయించి ఇవ్వటం జరిగిందని చెప్పారు. రానున్న ఎన్నికలలో ప్రజలందరూ సీఎం జగన్‌కు అండగా నిలిచి మళ్లీ గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని కోన రఘుపతి కోరారు. వైఎస్సార్ సీపీ బాపట్ల నియోజక వర్గం పరిశీలకులు డాక్టర్ రూత్‌రాణి, సినీ రచయిత కోన వెంకట్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు, సర్పంచ్ నక్కా లలితకుమారి, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

లారీ ఢీ, 10 గొర్రెలు మృతి



బల్లికురవ: గ్రానైట్ లారీ అదుపుతప్పి గొర్రెల మందపైకి దూసుకెళ్లటంతో గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. ఈఘటన మంగళవారం రాత్రి బల్లికురవ మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామ సమీపంలో జరగ్గా మంగళవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడి వివరాల మేరకు.. సంతమాగులూరు మండలం గురిజేపల్లి క్వారీ నుంచి గ్రానైట్ రాయి లోడు చేసుకుని వేమవరం, నాలుగు రోడ్ల జంక్షన్‌వైపు లారీ వస్తోంది. ఉప్పుమాగులూరు గ్రామ సమీపంలో అదే గ్రామానికి చెందిన సూరేపల్లి మల్లికార్జునకు చెందిన గొర్రెల మంద రోడ్డు మార్జిన్‌లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. లారీ అదుపుతప్పి మందపైకి దూసుకురావటంతో 10 గొర్రెలు అక్కడికక్కడే చనిపోయాయి. సుమారు రూ.1 లక్ష పైచిలుకుష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. లారీ రోడ్డు మార్జిన్‌లో బోల్తా కొట్టటంతో డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి.

పనిచేసే వారికి టీడీపీలో గుర్తింపు లేదు

తెదేపా మాజీ రాష్ట్ర కార్యదర్శి బోయపాటి వెంకటరమణ ఆవేదన



పెదకాకాని: తెలుగు దేశం పార్టీలో ఆత్మగౌరవం, క్రమశిక్షణలతో పనిచేసే వారికి గుర్తింపు లేదని ఆ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బోయపాటి వెంకటరమణ మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జిల్లాతోపాటు పొన్నూరు నియోజకవర్గంలో ఇటీవల పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల నిరసన వ్యక్తం చేశారు. పార్టీ మూల సిద్ధాంతాలకు తిలోదకాలు ఇస్తున్న తీరుపట్ల క్రమశిక్షణ కలిగిన ఎన్టీఆర్ అభిమానులకు తీవ్ర ఆవేదన మాత్రమే మిగిలిందన్నారు. అంకిత భావంతో పనిచేయడం తప్ప ఏనాడూ ఏదీ ఆశించలేదన్నారు. తుదిశ్వాస వరకూ అమర జీవి నందమూరి తారక రామారావు అభిమానిగానే బ్రతుకుతానని బోయపాటి వెంకటరమణ అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి

- 'గుడ్‌మార్నింగ్ చీరాల' కార్యక్రమం
- వాకర్స్‌తో సమన్వయకర్త కరణం వెంకటేష్ మాటామంతీ



వాకర్స్‌తో మాట్లాడుతున్న సమన్వయకర్త వెంకటేష్

చీరాల: నియోజకవర్గంలో కరణం మార్క్‌తో అభివృద్ధి పనులను పూర్తి చేశాం.. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణం, రూరల్ గ్రామాల్లో అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ప్రణాళికాబద్ధంగా కృషిచేశారని నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం చీరాలలో నూతనంగా 'గుడ్‌మార్నింగ్ చీరాల' కార్యక్రమాన్ని సమన్వయకర్త ప్రారంభించారు. పట్టణంలోని ఎస్‌ఆర్‌అండ్‌సీఎం హైస్కూల్ క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, వాకర్స్‌ను సమన్వయకర్త కలిసి వారితో మాట్లాడారు. హైస్కూల్ ఆవరణలో మైదానం, పార్కు, మహిళల జిమ్, పురుషుల కోసం జిమ్ తదితర అభివృద్ధి పనులను వాకర్స్‌తో కలిసి పరిశీలించారు. వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా చీరాల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేశామన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటుగా చీరాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు అన్నీ అభివృద్ధి పనులను పూర్తిచేయించామన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి అలజడులను లేకుండా ప్రశాంతంతను ప్రజలకు కల్పించామన్నారు. అభివృద్ధికి సీఎం జగనన్న అందిస్తున్న సహకారంతో త్వరగా పనులు చేయించామని, రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వెంకటేష్ ప్రజలకు, వాకర్స్ ప్రతినిధులకు సూచించారు. మాట ఇచ్చిన మేరకు హామీలను పూర్తి చేసిన ఘనత మాదేనన్నారు. ఇక్కడ ఉన్న మేధావులు ఒకసారి ఆలోచించాలని కోరారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందించి ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. మీరందరూ నియోజకర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసే విధంగా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు జగదీష్, బాలకృష్ణ, పట్టణంలోని వైద్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

ధూళిపాళ్లలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షక బృందం



ఇంటింటికి పర్యటిస్తున్న ప్రంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షక బృంద సభ్యుడు డాక్టర్ కోటేశ్వరరావు

సత్తెనపల్లి: ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షక బృంద వైద్యుడు డాక్టర్ కోటేశ్వరరావు పల్స్‌పోలియో కార్యక్రమం క్షేత్ర స్థాయి సందర్శనకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామ పరిధిలో ఉన్న భాగ్యనగర్ కాలనీ, కళ్లం స్పిన్నింగ్ మిల్‌ను మంగళవారం సందర్శించారు. కళ్లం స్పిన్నింగ్ మిల్‌లో పని చేస్తున్న కార్మికుల గృహాలను సందర్శించి ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారా లేదా అనేది పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది రెండవ, మూడవ రోజు గృహాలను సందర్శించి పోలియో చుక్కలను వేయించుకోని పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేస్తున్నారా లేదా అని, గృహాల మీద మార్కింగ్ చేస్తున్నారా లేదా అనేది పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ వి.ప్రదీప్, ఆరోగ్య విస్తరణాధికారి పి.శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది సునీత, నటరాజ్, నవీన, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులకు భవిత కేంద్రంతో మేలు

జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ జ్యోత్స్న



మాట్లాడుతున్న జిల్లా సమగ్ర శిక్ష అధికారి జ్యోత్స్న

అద్దంకి: విద్యార్థులకు భవిత కేంద్రంతో ఉపయోగంగా ఉంటుందని సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా ఐఈ కో ఆర్డినేటర్ మట్లా జ్యోత్స్న అన్నారు. ఆమె మంగళవారం స్థానిక భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె కేంద్రంలోని రిజిస్టర్, పిల్లల నోట్ బుక్స్ పరిశీలించారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపిస్తున్న శ్రద్ధపై ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ భవిత కేంద్ర నిర్వహణ బాగుందన్నారు. దాతల చేయూతతోపాటు, ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా వారికి అవసరమైన పరికరాలు అందిస్తున్నట్లు చెప్పారు. అద్దంకి కేంద్రాన్ని మిగిలిన కేంద్రాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పిల్లల మానసికంగా పరిపక్వత కోసం ఉపాధ్యాయులు తీసుకుంటున్న శ్రద్ధ బాగుందని ప్రశంసించారు. ఇదే విధంగా మిగిలిన కేంద్రాల్లోనూ దాతలు ముందుకు వచ్చి వారికి అవసరమైన ఉపకరణాలు అందించి వారి భవితకు బంగారు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ గంగాధరరావు, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాస్, పాలపర్తి యోనా పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతికి ఇంగ్లాండ్ జాగ్రఫీ విద్యార్థులు ఫిదా

- ఐలవరం హైస్కూల్‌లో వినూత్న కార్యక్రమం
- ఇంగ్లండ్, ఐలవరం విద్యార్థుల మధ్య కొనసాగుతున్న పెన్‌పాల్



ఇంగ్లాండ్ జాగ్రఫీ విద్యార్థులతో మాట్లాడుతున్న ఐలవరం హైస్కూల్ విద్యార్థి

ఐలవరం(భట్టిప్రోలు): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భిన్నత్వంలో ఏకత్వంను తెలియచేసే ఓ వినూత్న కార్యక్రమాన్ని భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఇంగ్లాండ్‌లోని సౌత్ బ్యాంక్ యూనివర్సిటీలో ఉపాధ్యాయ విద్యార్థులకు జాగ్రఫీని బోధించే ఎమిలీ రాబెల్ జూమ్ ద్వారా వీక్షించారు. ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పాశ్చాత్య దేశాలకు మార్గదర్శకంగా ఉంటాయని అంతే కాక ఎంతో ప్రత్యేకత సంతరించుకుందని పేర్కొన్నారు. గత కొద్ది కాలంగా ఆమె యూనివర్సిటీలోని విద్యార్థులకు ఐలవరం హైస్కూల్ విద్యార్థులకు ఉత్తర ప్రత్యుత్తరాలు (పెన్‌పాల్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణను ఎమిలీ రాబెల్ అభినందించారు.

తెనాలిలో తాపీ కార్మికుడి హత్య



ఫిలిప్ మృతదేహం

తెనాలిరూరల్: స్థానిక ఐతానగర్‌లో వృద్ధుడు హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేకెత్తించింది. లంకదిబ్బ 3వ లైనుకు చెందిన చింతాబత్తుని ఫిలిప్ (60) హత్యకు గురై రోడ్డు వెంబడి పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించి టూటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. తాపీ కార్మికుడైన ఫిలిప్ భార్య గతంలోనే మృతి చెందింది. అతని కుమారుడు కూడా గతంలో ఆత్మహత్యకు పాల్పడ్డా డు. కుమార్తెకు వివాహం చేయగా ఆమె చీరాలలో ఉంటోంది. ఒంటరిగా నివసిస్తుండే ఫిలిప్‌కు మద్యం అలవాటు ఉంది. మద్యం మత్తులో గతంలో స్థానికులతో స్వల్ప ఘర్షణలు పడ్డాడు. మంగళవారం ఉదయం లంకదిబ్బ ప్రాంతానికే చెందిన ఓ యువకుడితో ఘర్షణ జరిగినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆ యువకుడు ఫిలప్‌పై విచక్షణా రహితంగా దాడి చేయడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడని భావిస్తున్నారు. టూ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. హత్యకు పాల్పడిని వ్యక్తి గురించి ఆరా తీస్తున్నారు.

గురుకుల ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

గుంటూరుఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (ఏపీఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలో నడుపుతున్న గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సంస్థ గుంటూరు జిల్లా కన్వీనర్ జె.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతితోపాటు జూనియర్ ఇంటర్‌లో ప్రవేశం పొందేందుకు తాడికొండ, గుంటూరులోని మైనార్టీ బాల, బాలికలు ఏపీఆర్ఎస్. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మైనార్టీ విద్యార్థులు నేరుగా ఆయా కళాశాలలు, పాఠశాలల్లో ప్రవేశం పొందవచ్చన్నారు.

పరిశోధనలు, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టండి


డాక్టర్ సుధాకరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సుధాకరరావు

చేబ్రోలు: విద్యార్థులు పరిశోధనలు, అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టాలని యూఎస్ఏలోని డబ్ల్యూఏఎంఎస్ లైట్ ఫెల్లో ప్రెసిడెంట్ అండ్ సీఈఓ డాక్టర్ సుధాకర్ రావు తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫండమెంటల్స్, అనాలిసిస్, డిజైన్, ఫ్యాబ్రికేషన్ అండ్ టెస్ట్ ఆఫ్ అడ్వాన్డ్స్ యాంటినాస్ ఫర్ స్పేస్, ఏయిర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన్స్' అనే అంశంపై అంతర్జాతీయ స్థాయి సదస్సు మంగళవారం నిర్వహించారు. డాక్టర్ సుధాకర్ రావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికి లెర్నింగ్, అప్లై, డెవలప్, ఇన్నోవేట్, లీడ్ చేసే ఐదు గుణాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సిస్టమ్స్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, మెకానికల్, టెస్ట్స్ అండ్ కస్టమర్ అండర్‌స్టాడింగ్ వంటి క్రిటికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని కోరారు. అవుట్‌సైడ్ ఆఫ్ ద బాక్స్ ఆలోచించి కాన్సెప్ట్‌లను డెవలప్ చేయాలని చెప్పారు. ప్రాథమిక అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని వాటిని సమస్యలకు అన్వయించి ఫలితాలను రాబట్టాలని వివరించారు. పులివెందుల జేఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమణా రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడూ ఒకే విధంగా మూస ధోరణిలో పనులు చేసుకుంటూ వెళ్తే కొన్నాళ్లకే విద్యార్థులకు బోరు కొట్టేస్తుందన్నారు. పరిధిని దాటి సులువైన పద్ధతుల కోసం ఆలోచించాలని చెప్పారు. చేసే పనులను కాస్త కొత్తగా, సృజనాత్మకంగా చేయడానికి ప్రయత్నించాలని వివరించారు. జేపీఎల్ సీనియర్ ఇంజినీర్ డాక్టర్ నాసెర్ చహత్, యాంటీనా ఇంజినీర్ డాక్టర్ గౌరాంగి గుప్త, వైస్ చాన్సలర్ పి.నాగ భూషణ్ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో సీఆర్ జట్టుకు ప్రథమ స్థానం



గణపవరంలో క్రీడాకారులను అభినందిస్తున్న చుండి వేణుగోపాల్, అధ్యాపకులు

నాదెండ్ల: అంతర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ మెన్స్ విభాగంలో గణపవరం చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాల జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ నెల 2,3 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అంతర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న సీఆర్ కళాశాల జట్టు వరుసగా తొమ్మిదో సారి విజేతగా నిలిచి రికార్డు నెలకొల్పింది. నరసరావుపేట ఎంఏఎం ఫార్మసీ కళాశాల చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నెలకొల్పిన రోలింగ్ ట్రోఫీని వరుసగా రెండోసారి దక్కించుకున్నారు. ఫైనల్ బీకాంకు చెందిన క్రీడాకారులు ఎం ప్రేమ్‌కుమార్, బి సాగర్, ఎ సంజయ్‌బాబు, సంగీత్, ఫైనల్ బీఎస్సీకు చెందిన కె కుమార్ బాబు చక్కటి ప్రతిభతో యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారు. కళాశాలలో క్రీడాకారుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్ మాట్లాడుతూ త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాణించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీహెచ్ చైతన్య, పీడీ నాగేంద్రబాబు, లైబ్రేరియన్ నిరంజన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని హతమార్చిన ఇరువురికి యావజ్జీవం

నాల్గవ ఏడీజే కోర్టు న్యాయమూర్తి తీర్పు

పట్నంబజారు: వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ నాల్గవ ఏడీజే కోర్టు న్యాయమూర్తి మంగళవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే 2015 సంవత్సరంలో పట్టాభిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని బృందావన్ గార్డెన్స్‌లోని సాయిటవర్స్ అపార్టుమెంట్‌లో గార్నెపీ సుశీలాదేవి (80) వృద్ధురాలిని హత్య చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పట్టాభిపురం పోలీసులు దర్యాప్తులో భాగంగా ఫిరంగిపురానికి చెందిన కొరివి అశోక్, గేరా రాము అనే ఇద్దరు వ్యక్తులు వృద్ధురాలి మొహంపై దిండుతో ఒత్తి హత్యకు పాల్పడినట్లు గుర్తించారు. కొరివి అశోక్ గార్డెన్స్ సెంటరులోని అపోలో మెడికల్స్‌లో అప్పట్లో సేల్స్‌మెన్‌గా వ్యవహరిస్తుండేవాడు. వృద్ధురాలికి మందులు ఇవ్వాలనే నెపంతో ఇంటికి వెళ్లి హతమార్చి సుమారు 400 గ్రాములకుపైగా బంగారం, ఇంట్లో ఉన్న నగదును నిందితుడు అశోక్ తన స్నేహితుడైన రాములును తీసుకెళ్లారు. కేసు విచారణ సమయంలో నిందితులు పరారీ అయిన నేపథ్యంలో ఇరువురిపై మరో కేసు నమోదై ఉంది. దీనికి సంబంధించి నాల్గోవ ఏడీజే కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ శారదామణి వాదనలు వినిపించి పూర్తి స్థాయిలో నిందితులు నేరం చేసినట్లు రుజువు చేశారు. కోర్టు న్యాయమూర్తి ఆర్.శరత్‌బాబు ఇరువురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించడంతో పాటు, జరిమానా విధించారు.

క్లుప్తంగా

ఎన్నికల విధులపై బాధ్యతగా మెలగండి
డీఎస్పీ మురళీకృష్ణ

రేపల్లె రూరల్: ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధుల్లో బాధ్యతాయుతంగా మెలగాలని డీఎస్పీ టి.మురళీకృష్ణ ఆదేశించారు. ఎన్నికల విధులపై పట్టణంలోని పత్తిపాటి సీతారామయోగిని కల్యాణ మండపంలో మంగళవారం డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా పోలీసు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్నికల కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కండి



నిజాంపట్నం: రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని వైఎస్సార్ సీపీ నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు మోపిదేవి హరనాథబాబు కోరారు. నిజాంపట్నం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని అన్నారు. బాపట్ల జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వీరరాఘవయ్య మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి 60 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి అర్హులని తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా సభ్యులు కరిముల్లా, ప్రభాకర్, నిజాంపట్నం రెడ్‌క్రాస్ చైర్మన్ కె గౌరీ శంకర్, జాయింట్ సెక్రటరీ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత జగనన్నకు అండగా నిలుద్దాం



గోవాడ(వేమూరు): సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసిన నిజమైన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నియోజవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. అమర్తలూరు మండలంలోని గోవాడ గ్రామంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. తద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాల్లో అవినీతికి తావు లేకుండా ప్రతి ఇంటికీ చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీపీ నరేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు యలవర్తి సురేష్, గ్రామ సర్పంచ్ బేత పూడి ఆదినారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావంతో ఉండాలి

రేపల్లె రూరల్: విద్యార్థులు విద్యతో పాటు సేవా కార్యక్రమాల లోనూ చురుకుగా పాల్గొనాలని ఐఆర్ఈఎఫ్ విద్యా సంస్థల అధినేత బిషప్ డాక్టర్ ఇమ్మానుయేలు రెబ్బా అన్నారు. మండలంలోని పెనుమూడి గ్రామంలో ఆర్‌సీ కళాశాల ఎన్ఎస్ఎస్-2 విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల క్యాంప్‌ను మంగళవారం ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. సేవా కార్యక్రమాలలో పాల్గొనే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు సహకార భావం అలవడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన తుప్పలను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు జీ.డానియేలు, జీనాని, రణధీర, ఆవుల వంశీకృష్ణారెడ్డి, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

వేమూరు: భార్యా భర్తల మధ్య గొడవ కారణంగా గడ్డి మందు తాగి పాముల ఆంజనేయులు (37) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వేమూరు గ్రామానికి చెందిన పాముల ఆంజనేయులు ట్రాక్టర్ డ్రైవరుగా పని చేస్తున్నాడు. ఇటీవల ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోలేక వైద్య పరీక్షలు చేయించారు. మద్యం సేవించరాదని వైద్యులు చెప్పారు. సోమవారం మద్యం సేవించి ఇంటికి వెళ్లాడు. దీంతో భార్యా భర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో పొలానికి వెళ్లి గడ్డిమందు సేవించాడు. సమాచారం తెలుసుకున్న ఆయన బంధువు ఘటనా స్థలం వద్దకు వెళ్లాడు. 108 వాహనం ద్వారా వేమూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. అక్కడి నుంచి గుంటూరు వైద్యశాలకు పంపించారు. అక్కడ వైద్యులు వైద్య సేవలు అందిస్తుండగా మృతి చెందినట్లు ఎస్ఐ రాజశేఖర్ మంగళవారం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు చెప్పారు.

శివరాత్రి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

- వేడుకలకు సిద్ధమవుతున్న బాలకోటేశ్వరుని ఆలయం
- తరలి రానున్న భక్త జనం



ఖాజీపాలెంలో కాశీ విశ్వనాథస్వామి దేవాలయం

భట్టిప్రోలు: భట్టిప్రోలులో కొలువైన శ్రీ కంచి కామాక్షీ సమేత శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయం మహా శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతుంది. ఈ దేవాలయానికి రెండున్నర శతాబ్దాలకు పైగా వెల్లటూరు వంశీకులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 8న మహా శివరాత్రి సందర్భంగా స్వామి వార్లకు బింది తీర్థం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవాలయ అర్చకులు తెలిపారు. ఆ రోజు రైతులు పశు సంపదను తీసుకు వచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు. అద్దేపల్లి, భట్టిప్రోలులోని పురవీధులు శివ నామస్మరణతో మారుమ్రోగుతాయి. భక్తులు వాహనాలతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.

మహాశివరాత్రి వేడుకలకు సర్వ సిద్ధం

పిట్టలవానిపాలెం: మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ఈ నెల 8న మహా శివరాత్రి వేడుకలు అత్యంతవైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వారణాశి రామకృష్ణ తెలిపారు. మంగళవారం దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 450 ఏళ్లకు పూర్వం నిర్మించిన ఈ దేవాలయంలో ప్రతి ఏటా మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 8న ఉదయం స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాత్రికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్వామి వారి కల్యాణోత్సవాన్ని భక్తజనం నడుమ వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. పరిసర గ్రామాల భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

నేటి నుంచి కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

పెదపులివర్రు(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో చరిత్ర ప్రసిద్ధి గాంచిన బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీ రాజరాజ నరేంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాలు బుధవారం నుంచి 11 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి మేకా సాంబశివరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ జంపని అంజయ్య, సభ్యులు మంగళవారం తెలిపారు. స్వామి వారిని బుధవారం పెండ్లి కుమారుడిని చేస్తారు. 7న నెమలి వాహనంపై గ్రామోత్సవం, 8న కల్యాణోత్సవం, 9న రథోత్సవం, 10న వసంతోత్సవం, 11న ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా స్వామి వారి కల్యాణ మహోత్సవాలను మహా శివరాత్రి పర్వదినాన నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.



పెదపులివర్రులోని రాజరాజ నరేంద్రస్వామి దేవాలయం



భట్టిప్రోలులోని బాలకోటేశ్వర స్వామి దేవాలయం

పిట్టలవానిపాలెం: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బండ్లమ్మ వారిని రాజశ్యామల దేవిగా అలంకరించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



జనసేన, టీడీపీ వర్గీయులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వరికూటి

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని 7 గ్రామాల నుంచి ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి సమక్షంలో 24 కుటుంబాలు టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. మంగళవారం అమృతలూరులోని పార్టీ కార్యాలయంలో వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు సమక్షంలో పార్టీలో వీరంతా చేరారు. వీరికి కండువాలు కప్పి అశోక్‌బాబు పార్టీలోకి ఆహ్వానించారు. అశోక్‌బాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. సీఎం జగన్ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకుని మరొకసారి సీఎం జగన్‌ను సీఎంని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మొర్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నిమ్మగడ్డ ప్రమీల, జంపని మునిలక్ష్మి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఈ-పంట జాబితాలను సరి చూసుకోండి



మాట్లాడుతున్న రవి కిరణ్మయి

భట్టిప్రోలు: రైతులంతా ఈ-పంట ముసాయిదా జాబితాను రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి సరి చూసుకోవాలని భట్టిప్రోలు సర్పంచ్ దారా రవికిరణ్మయి కోరారు. మంగళవారం భట్టిప్రోలు-1 రైతు భరోసా కేంద్రంలో ఈ- పంట నమోదు ముసాయిదా జాబితా విడుదలకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. వ్యవసాయ అధికారి జి.మీరయ్య అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ రవికిరణ్మయి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ-పంట నమోదు ప్రక్రియ జరిగిందన్నారు. రైతులు తాము సాగు చేసిన పంట వివరాలను ఈ-పంటలో నమోదు చేయించుకున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించిన జాబితాలను ఆర్బీకేలలో సామాజిక తనిఖీ కోసం ఉంచడం జరుగుతుందన్నారు. వీఏఏలు మైత్రేయి, రత్నరాజు, రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్



వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో అంబటి మురళీకృష

- సంక్షేమ సారథిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం
- జగన్నామ సంక్షేమం వైద్య శిబిరంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు: ఆదర్శ రాజకీయ పార్టీ నిర్మాతగా చరిత్ర సృష్టించిన సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డితో రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కలిసి నడవడం చారిత్రాత్మక అవసరమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం పొన్నూరు పట్టణంలో ఏర్పాటు చేసిన బజరంగ్ సంక్షేమ సంగమం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గారడి రాజకీయాలు రాజ్యమేలుతున్న వేళ ప్రజా సంక్షేమం కోసం నవరత్నాలను సంధించి సవ్యసాచిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. నవరత్నాలు అందుకున్న ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలను పునికి పుచ్చుకొని బజరంగ్ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలను చేస్తుందని తెలిపారు.

బజరంగ్ జగన్నామ సంక్షేమ సంగమం ఈ కార్యక్రమంలో పొన్నూరులో కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఈ శిబిరానికి 1,118 మందికి పైగా గ్రామ ప్రజలు వచ్చి కంటి పరీక్షలు, గుండె పరీక్షలు చేయించుకున్నట్లు వివరించారు. ఫిజియోథెరపి సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. వీరిలో 18 మందికి యాంజియోగ్రామ్ సూచించగా వారిని శుక్రవారం ఉదయం ప్రత్యేక వాహనంలో విజయవాడకు తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. జగనన్న సంక్షేమ పాలనలో పేదల ఇంటి ముందుకే సంక్షేమ ఫలాలను అందిస్తూ ఇది ఒక పవిత్ర కార్యంగా గత సంవత్సర కాలంగా బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో కంటి సమస్యల నివారణకై నేత్రజ్యోతి కార్యక్రమంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఏడు పనిదినాల్లో కళ్లజోళ్ల పంపిణీ, మీ గుండె పదిలం కార్యక్రమంలో ఉచిత గుండె పరీక్షలు, అవసరమైన వారికి యాంజియోగ్రామ్ నిర్వహించి సమస్య ఉన్నవారికి స్టంట్స్, బైపాస్ సర్జరీలు చేయించనున్నట్లు వెల్లడించారు. దివ్యాంగ దర్శిని కార్యక్రమంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, జైపూర్ కాలు, వెస్ట్రన్ కమోడ్లు అందజేశారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులను శిబిరానికి ప్రత్యేక వాహనాల ద్వారా తీసుకువచ్చి, పరీక్షలు నిర్వహించి తిరిగి పంపించడానికి ఏర్పాటు చేయడం పై పొన్నూరు వాసులు హర్షం వ్యక్తం చేశారు.

బైక్ మాయంపై కేసు నమోదు

పెదకాకాని: పెదకాకానిలో బైక్ మాయంపై కేసు నమోదైంది. కొర్నెపాడు గ్రామానికి చెందిన చిలకా ఏసుబాబు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రార్థనల నిమిత్తం పెదకాకాని తోటకు వచ్చాడు. స్థానిక స్టాండ్‌లో బైక్ పెట్టి ప్రార్థన చేసుకునేందుకు లోనికి వెళ్లాడు. తిరిగి 2 గంటలకు స్టాండ్ వద్దకు వచ్చే సరికి బైక్ కనిపించలేదు. స్టాండ్ నిర్వాహకులకు టోకెన్ చూపించినప్పటికీ సరైన సమాధానం చెప్పలేదు. దీంతో బాధితుడు పెదకాకాని పోలీసులకు పార్కింగ్ నిర్వాహకుడిపై ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు కేసు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

భట్టిప్రోలు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జేవీబీ మల్లికార్జునరావు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. అధికారులు శాఖల వారీ సమాచారంతో హాజరు కావాలని కోరారు.

నేడు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం సూరేపల్లి సచివాలయం పరిధిలో బుధవారం పద్మశాలీయ కల్యాణ మండపంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జెవీబీ మల్లికార్జునరావు మంగళవారం తెలిపారు. ఈ క్యాంప్‌లో పీహెచ్‌సీల వైద్యులు, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ స్పెషలిస్ట్ డాక్టర్లు, కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. రోగులకు ఉచితంగా మందులు అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

తాగునీరు పునరుద్ధరణ

భట్టిప్రోలు: భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని హిందూ స్మశానవాటిక వద్ద ఉన్న రక్షిత మంచినీటి సరఫరా పథకం మోటారు సోమవారం దగ్ధమవ్వడంతో తాగునీరు లేక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. స్పందించిన సర్పంచ్ రవి కిరణ్మయి సిబ్బందితో కొత్త మోటరును వెంటనే ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి తాగునీరు యథాతథంగా సరఫరా కావడంతో సమస్య పరిష్కారమైంది.

ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు

తాతావారిపాలెం(భట్టిప్రోలు): తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం సూరేపల్లి పంచాయతీ పరిధిలోని తాతావారిపాలెంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక రామాలయంలో భజన సంకీర్తనలు, ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 8న సువాసినీలతో లక్ష్మీదేవికి కుంకుమార్చన చేయటం ద్వారా కార్యక్రమాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

భట్టిప్రోలు: ఏపీ ప్రైవేటు (అన్ ఎయిడెడ్) పాఠశాలల్లో ఆర్టీఈ యాక్ట్ 2009 ప్రకారం పేద విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు ఎంఈవోలు పి. లాజర్, ఎన్.దేవరాజులు మంగళవారం తెలిపారు. ఈ 25 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఎంపిక విధానం లాటరీ పద్ధతి ద్వారా జరుగుతుందని వివరించారు.

8న నల్లపాడు అగస్త్యేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు

గుంటూరు రూరల్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లపాడులోని శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్యామల రఘునాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామివారికి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, అఖండ స్థాపన పూజలు, శ్రీ లక్ష్మీగణపతి హోమం, రుద్రహోమం, నవగ్రహ, పంచసూక్త హోమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వెంగళాయపాలెం, నల్లపాడు గ్రామంలోని పుష్యాద్రి లక్ష్మీనరసింహక్షేత్రం, పుష్యాద్రి ఆకాశమల్లేశ్వరస్వామి క్షేత్రంలో శుక్రవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన కార్యదర్శి బెండపూడి లక్ష్మీనరసింహం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం స్వామివారి ప్రసాదం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

సంక్షేమ సారథి జగనన్నకు పట్టం కడదాం

- ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు
- 'సిద్ధం' సభను విజయవంతం చేయాలని పిలుపు
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ వర్గీయులతో మోపిదేవి, ఈవూరి గణేష్



మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి పక్కన సమన్వయకర్త డాక్టర్ ఈవూరి

నిజాంపట్నం: సంక్షేమ పథకాల సారథి జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. నిజాంపట్నంలో మంగళవారం వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు అందించని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్షల కోట్ల నగదును ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందించారని తెలిపారు. రేపల్లె నియోజకవర్గానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.1600 కోట్లను ప్రజల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 'సిద్ధం' సభలకు వస్తున్న జనాదరణ చూసి ప్రతిపక్షాలకు చెమటలు పడుతున్నాయని అన్నారు. రానున్న 40 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని ఈ ఎన్నికల్లో రేపల్లెలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి మన సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని అన్నారు. మహిళలు సుభిక్షంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ నెల 10న ప్రకాశం జిల్లా మేదరమెట్లలో జరగనున్న 'సిద్ధం' సభకు నియోజకర్గం నుంచి భారీగా కార్యకర్తలు తరలి వెళ్లి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు

మండలంలోని బావాజీపాలెం పంచాయతీ అడవల గ్రామానికి చెందిన 10 టీడీపీ కుటుంబాలు స్థానిక సర్పంచ్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరనాథబాబు, డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ప్రసాదం వాసుదేవ, జీడీసీసీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ నల్లపాటి రామయ్య, కూచినపూడి సహకార సొసైటీ చైర్మన్ మరకా శ్రీనివాసరావు, వైస్సార్ సీపీ బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ నజీర్ అహ్మద్, బండారు రామారావు, శొంఠి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సకాలంలో రేషన్ అందివ్వాలి

చెరుకుపల్లి: రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి రేషన్ సరుకులను సక్రమంగా లబ్ధిదారులకు పంపిణీ చెయ్యాలని తహసీల్దార్ ఆర్ బ్రహ్మం పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలు జరిగినట్లు గుర్తిస్తే అటువంటి వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శాంత లక్ష్మి, రాష్ట్ర డీలర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రావూరి నాగేశ్వరరావు, జిల్లా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, మండలంలోని డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను రైతులు అందిపుచ్చుకోవాలి

వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టరు స్మిత్



మాట్లాడుతున్న వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ స్మిత్

బాపట్ల: ప్రభుత్వ పథకాలను రైతులు అందిపుచ్చుకోవాలని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ డీడీ స్మిత్ పేర్కొన్నారు. బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రభుత్వ పథకాలపై రైతులు, యువతకు అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ స్మిత్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం పంటల రుణాలను అందించటం జరుగుతుందన్నారు. స్టేట్‌బ్యాంకు డిప్యూటీ మేనేజర్ పి.అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆర్థిక సాయం అందించటంతో పాటు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను అందిస్తుందన్నారు. ప్రధాన మంత్రి ఎంప్లామెంట్ గ్రాండ్స్ ప్రోగ్రామ్ క్రింద ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం, ఇతరులకు 15శాతం సబ్సిడీతో పరిశ్రమలను స్థాపించుకోవచ్చని తెలిపారు. ఉద్యానవన పంటలకు సైతం సబ్సిడీలు ఇస్తామని తెలిపారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వై.రామకృష్ణ మాట్లాడుతూ చిన్న పరిశ్రమలు స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. కోల్డ్ స్టోరేజీ గిడ్డంగి కోసం రూ.1.50 కోట్లు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ జన్నమ్మ, డాక్టరు కె.వి.ఎస్.రామిరెడ్డి, బి.రాజుకిరణ్, కె.కృపావతి, విష్ణువర్ధన్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలతో ప్రజలు బెంబేలు



సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు అయిన హుండీలో నగదును దొంగిలిస్తున్న ఆగంతకుల దృశ్యాలు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు మండలంలో దొంగలు రెచ్చిపోతున్నారు.దొంగల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోగా, కనీసం బాధితులు ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చెయడం లేదన్న విమర్శలున్నాయి. రాత్రి పూట గస్తీకూడా కేవలం సంతకాలకే పరిమితమవుతుందన్న ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

కేసులు నమోదు చెయ్యని దొంగతనాలెన్నో..

- తుమ్మలపాలెంలోని కృష్ణుని దేవాలయంలో నెల రోజుల కిందట ఇద్దరు ఆగంతకులు చొరబడి గడ్డపారతో హుండీని పగలగొట్టి అందులో ఉన్న సుమారు రెండు లక్షల రూపాయల నగదు పట్టువస్త్రాల్లో మూటగట్టుకుని వెళ్లిపోయారు.
- అదేవిధంగా ప్రత్తిపాడు శాలివాహన రామాలయం వెనుక బజారులో ఎం శ్రీనివాసరెడ్డి తన ఇంటి ముందుకు నిలిపిఉంచిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని అపహరించుకుపోయారు. వాహనంలో సుమారు యాభై వేల వరకు నగదు ఉన్నట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.
- అదేవిధంగా గత నెల 14వ తేదీన ప్రత్తిపాడులో పోలీస్ స్టేషనుకు కూతవేటు దూరంలో ఉన్న ఓ జనరల్ స్టోర్స్ షట్టర్ పగలగొట్టి అందులో ఉన్న రూ.15 వేల నగదుతో పాటు సరుకులు దొంగిలించుకుపోయారు.
- స్థానిక పీర్లచావిడి సమీపంలో ఉన్న మెడికల్ షాపు దుకాణం తాళాలు పగలగొట్టి గల్లాలో స్వల్ప మొత్తంలో ఉన్న నగదును దొంగిలించారు.
- చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సమీపంలో ఉన్న బంగారు పని చేసే దుకాణంలో షట్టర్ తాళాలు పగలగొట్టి బంగారం అనుకుని రోల్డ్‌గోల్డ్ వస్తువులు ఎత్తుకెళ్లారు.
- గుంటూరు- పర్చూరు రోడ్డులోని పెట్రోలు బంకు సమీపంలో ఉన్న ఓ బడ్డీ కొట్టులోకి చొరబడి అందులో ఉన్న సరుకులను దొంగిలించుకుపోయారు.
- రెండు రోజుల కిందట గనికపూడి కల్యాణ మండపం సమీపంలో తాళాలు వేసి ఉన్న రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లోకి ప్రవేశించి గడ్డపారతో ఇంటి తలుపులు, బీరువా తలుపులు పగలగొట్టి అందులో ఉన్న నల్లపూసల గొలుసు, తాళిబొట్టు, వెండి ప్లేటు, గ్లాసు.. వంటి మూడు లక్షల విలువైన వస్తువులను అపహరించుకుపోయారు. బాధితులు వచ్చి పోలీస్ స్టేషనులో పిర్యాదు చేసినప్పటికీ మంగళవారం మధ్యాహ్నం వరకూ పోలీసులు అటు వైపు కన్నెత్తైనా చూడలేదు. పై ఘటనలకు సంబంధించి బాధితులు పోలీస్ స్టేషనులో పిర్యాదు చేసినప్పటికీ ఒక్క కేసును కూడా నమోదు చేసిన దాఖలాలు లేవు. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండాపై దొంగతనాలకు సంబంధించి బాధితులే పలు సీసీ టీవీ ఫుటేజీలు తీసుకువచ్చి పోలీసులకిచ్చినా వారు పట్టించుకున్న పాపానపోలేదు.
- తాజాగా ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయంలోనికి చొరబడి గడ్డపారతో తాళాలు,ఉండీ పగలగొట్టి, హుండీని తీసుకుని బయయకు వచ్చారు. ఎంతకూ హుండీ తెరుచుకోకపోవడంతో ఆలయం సమీపంలో హుండీ పడేసి వెళ్లిపోయారు.